సినీమా కధ

గంటి సూర్య ప్రకాశరావు

అనుకూలుడైన భర్త, ఆదరించే అత్తమామలు, రాధ కాపురం సుఖంగానే గడచిపోయింది. కాని విధి వైపరీత్యాన్ని తప్పించగలిగిందెవరు ?

సేఠ్ హీరాలాల్ ఇంటినుంచి బెజవాడ స్టేషన్ చేరుకునేసరికి ఏడుగంటలు దాటింది. అప్పటికే మద్రాసువెళ్లే మెయిల్ సుమారు ఒక గంట ఆలస్యం అని కూడా తెలిసింది. బయట వర్షం కురుస్తున్నా, స్టేషన్‌లో ప్రయాణీకుల రద్దీ ఎక్కువగానే ఉంది, ప్రయాణీకుల గొడవతో చికాకు కలిగించే వెయిటింగ్ రూములోకన్నా సావకాశంగా కాఫీ త్రాగుతూ కూర్చోవచ్చని రెస్టారెంట్‌లో అడుగుపెట్టగానే నా కోసమే ఎదురు చూస్తున్న అసిస్టెంట్ సుబ్బారావు నన్నుచూచి పలకరించాడు. వెళ్ళి ఎదురుగా కూర్చున్నాను కాఫీకి ఆర్డరిచ్చాను. కొంతసేపు ఇద్దరం ఏమీ మాట్లాడలేదు

"ఇంతకీ సేట్ ఏమన్నాడు?" నా మౌనాన్ని ఛేదిస్తూ అడిగాడు సుబ్బారావు.

"ఊ! అతన్ని ఒప్పించడానికి చాలా కష్టపడవలసి వచ్చింది రెండు మూడు రోజుల్లో తప్పకుండా సర్దుబాటు చేస్తాను అని మాట ఇచ్చాడు. నిన్ను ఇక్కడ ఉండిపొమ్మంటున్నది నువ్వువచ్చేటప్పుడు తీసుకొని వస్తావనే" అన్నాను సర్వర్ తీసుకొని వచ్చిన కాఫీని మెల్లగా త్రాగుతూ.

"అయితే అతను మొదట నిరాకరించడానికి కారణం సినిమా 'కథ'ను గురించే అనుకుంటాను" అన్నాడు సుబ్బారావు కాని నేనేమీ మాట్లాడకుండా 'అయివుండవచ్చు'నన్నట్లు తల ఆడించాను.

ఇంతలో ఆలస్యంగా వస్తుందన్న రైలు కొంచెం ముందుగానే రావచ్చుననీ, కాని గూడూరుకి అవతల వర్షాలకి రైలుపట్టాలు కొన్ని తప్పిపోయినట్టు వార్త తెలిసిందనీ, మెయిలు మద్రాసుకి చేరుకునేటప్పటికి ఎంత ఆలస్యం అవుతుందో చెప్పలేమనీ మైక్‌లో రైల్వే అధికారులు చేసిన ప్రకటన విని, సుబ్బారావు నన్ను ప్రొద్దునే జి. టి లో వెళ్ళమని సలహా ఇవ్వబోయాడు. కాని నేను వినిపించుకోకుండా బయటికివచ్చి ప్లాట్‌ఫారంమీద నిల్చున్నాను రైలు కోసం ఎదురు చూస్తూ.

"సుబ్బారావ్, సేట్ నాకు మాట ఇచ్చాడు. కాని నేను వెళ్ళిపోయినట్లు తెలిస్తే, ఇంకొంత ఆలస్యం చేస్తాడేమో. ఎలాగైనా వారం రోజులలో డబ్బుతో సహా మద్రాసులో కలుసుకుంటానని ఆశిస్తున్నాను" అన్నాను ప్లాట్‌ఫారంమీదికివచ్చి ఆగిన రైల్లో నా కంపార్టుమెంటుని వెతికి చూసుకుని కూర్చున్నాను.

"మీరేమీ దిగులు పడకండి. అదంతా నేను సవ్యంగానే చేసికొనివస్తాను" అని సుబ్బారావు ఇంకా ఏదో చెప్పబోతూండగా రైలు కదిలింది.

కంపార్టుమెంటులో ముసుగుతన్ని పడుకునిఉన్న మరొక ప్రయాణీకుడు తప్ప, ఇంకెవరూ అందులో లేనందుకు కొంచెం సంతోషించాను బెడ్డింగు విప్పటానికి బద్ధకంవేసి బెర్తుమీదే కిటికీ దగ్గరగా కూర్చుని సిగరెట్టు వెలిగించి క్రమ క్రమంగా దూరమైపోతూన్న స్టేషన్ని మిణుగురు పురుగుల్లాగ వెలుగుతూఉన్న దీపాలను చూస్తూ, ఆలోచించడం మొదలుపెట్టాను

ఇప్పుడు బెజవాడ ఒక ముఖ్యమైన పనికోసం రావలసి వచ్చింది ఇంతవరకూ దరిదాపు నేను తీసిన సినిమాలు అన్నిటికీ పెట్టుబడి పెట్టిన సేట్ హీరాలాల్ ఎందుకనో ప్రస్తుతం నేను తీద్దామనుకుంటూన్న సినీమాకి డబ్బు ఇవ్వడానికి నిరాకరించాడు. కాని నేను స్వయంగా కలుసుకుని బలవంతం చేయడంవల్ల ఒప్పుకున్నాడు. బహుశ తీయబోయే 'కథ' విషాదాంతంగా ఉండటంవల్ల, విజయవంతమవదని భయపడి వుంటాడని సుబ్బారావు తన మాటల్లో సూచించాడు, తను కూడా సేట్ అభిప్రాయంతో ఏకీభవిస్తున్నట్టుగా. కాని నాకు మాత్రం ఎందుచేతనో ఈ 'కథ'నే సినీమాగా తీయాలని ఎక్కువ ఇష్టంగా ఉండేది మొదట నుంచీ కూడా. నిజానికి అది నా జీవితకథతో ఎక్కువగా సంబంధం కలిగిఉంది అనటానికి సందేహంలేదు. ఈ సినీమా వ్యవహారాల్లో దిగడం కూడా చిత్రంగా జరిగింది. రాధ ఆనాడు సహాయం చేయక పోయినట్లయితే నా జీవితం ఇంకేవిధంగా ఉండేదో చెప్పలేను.

బుద్ధితెలిసీ తెలియని వయస్సులోనే తల్లీ తండ్రీ మరణించటంవల్లా, మేనమామతప్ప వేరే బంధువులు ఎవరూ లేకపోవటంవల్లా ఆ ఇంట్లో అడుగుపెట్టినప్పుడు మొదట్లో గుర్తుపట్టలేక ఈ కొత్త వాళ్లెవరా అన్నట్టు చూసింది రాధ.

"బావని అప్పుడే మర్చిపోయావా?" అని తనికి గుర్తు చేస్తూ అత్తయ్య నన్ను పలకరించినపుడు "వో" విశ్వంబావా! అంటూ నా చేయిపట్టుకొని లోపలికి తీసుకొనివెళ్ళి ఎన్నో విషయాలు అడిగింది చనువుగా. నేను సిగ్గుపడటం చూసి ఎగతాళి కూడా చేసింది.

"సిగ్గుకి మీ అత్తయ్యనే పోలాడు, పాపం విసిగించకే!" అంటూ అత్తయ్య లోపలికి ప్రవేశించటంతో కొంచెం విముక్తి కలిగింది. అప్పటివరకూ రాధ ప్రశ్నలకి ఉక్కిరి బిక్కిరి అయిననాకు.

రాధ నాతో ఎంత చనువుగా ఉంటూన్నప్పటికీ ఎందుకో ధైర్యంగా మాట్లాడలేకపోయేవాడిని. ఎన్నో సార్లు నేనంటే ఎటువంటి అభిప్రాయమో అడిగి తెలుసుకుందామని అనుకున్నానుకాని సాహసించి అడుగలేకపోయేవాడిని నాలోని ఈబలహీనతే రాధని నాకు కాకుండా చేసింది చివరకు.

మామయ్య బయటివూర్లకు పనిమీదవెళ్ళవలసి ఉండటంవల్ల తరచు ఇంట్లో వుండటం పడేది కాదు మొదటి రోజుల్లో నేనంటే ఆదరణ చూపిన అత్తయ్య రాను రాను తర్వాత ఎందుకో విసుక్కోవడం గమనించాను. మామయ్య ఇంట్లో వుండటం తటస్థపడినప్పుడల్లా నేను బాగా చదువుకోవడం లేదనేది అప్పుడప్పుడు ఫిర్యాదు చేయడం కూడా వినేవాడిని. ఎప్పుడూ రాధను గురించే ఆలోచిస్తూ, చదువుమీద శ్రద్ధ వహించలేకపోయేవాడిని. స్కూల్ ఫైనల్ చేరుకునేలోగా రెండు మూడు దండయాత్రలు చేశాను కూడా.

"స్కూలు ఫైనల్‌కి వచ్చిన మొదటి రోజుల్లో సంబంధం చూడమని అత్తయ్య అప్పుడప్పుడు పోరు పెట్టడంవల్ల మామయ్య రాధకి పెళ్ళి చేసే యత్నంలో ఉన్నాడని తెలిసింది. అప్పటికే రెండు మూడు సంబంధాలు చూశారు కాని అత్తయ్యకి ఇష్టంలేకపోవడంవల్ల వదులుకోవలసి వచ్చింది

"పోనీ మేనరికం చేసుకోగూడదా? అని పొరుగింటి రమణమ్మగారు పెరట్లో పిట్టగోడ దగ్గర కలుసుకున్నప్పుడల్లా సలహా ఇచ్చినప్పుడు·

"ఒక్కగాను ఒక్క కూతురు అచ్చటా ముచ్చటా తీర్చుకోవద్దంటావమ్మా!" మూతి వంకరగా పెడ్తూ ఇచ్చే జవాబు విన్నప్పుడు, నాలో నేనే మధనపడేవాడిని కాని పైకి ఏమీ అనలేకపోయేవాడిని.

పరీక్షలు జరుగుతూ ఉండగా నాతోబాటు ఒకప్పుడు చదువుకుని అప్పటికే కాలేజీలో చదువుతూ ఉన్న కేశవరావుని గురించి మామయ్య నన్ను అడిగినప్పుడు రాధ పెండ్లి అతనితో నిశ్చయం అయిందని తెలిసింది. లోపల ఎంత బాధపడ్డా పైకి కేశవరావుని గురించి మంచిగానే చెప్పా మామయ్యతో. రాధ తనకు పెండ్లి ప్రయత్నాలు జరుగుతున్నాయి అని తెలిసి కూడా నాతో చనువుగా ఉండటం చూసి, ఆమె అభిప్రాయం ఏమిటో అడుగుదామనుకొన్నాను కాని ఎందుకో అడగలేకపోయాను.

పరీక్షా ఫలితాలు తెలిసే రోజునే పెండ్లివారు వచ్చి, ముహూర్తం పెట్టించుకుని వెళ్ళారని తెలుసుకున్నాను. పరీక్ష పోయిందని విని మామయ్య చాలా కోప్పడుతాడనుకున్నాను. కాని పెళ్ళివారిని రైలెక్కించిం తర్వాత ఆ రోజునే పైవూరికి వెళ్ళవలసి రావడం వోవిధంగా నా అదృష్టమే అయింది.

పేపరు చేతికి పట్టుకుంటూ, ఇంట్లో అడుగు పెట్టేసరికి రాధ ఒంటరిగా ఉండటం, అత్తయ్య రమణమ్మగారి ఇంటికి వెళ్ళడం, రాధతో ధైర్యంగా మాట్లాడడానికి తగిన అవకాశం కలిగించాయి. ఆనాడు మా ఇద్దరి మధ్యా జరిగిన సంభాషణని ఎన్నటికీ మరువలేను.

గదిలో అడుగుపెడుతూఉండగా అడుగులచప్పుడు విని 'ఎవరూ' అంటూ ఏదో పుస్తకం చదువుకుంటూ మంచంమీద పడుకుని ఉన్న రాధ లేచి కూర్చుంది నన్ను చూసి· నాకు ఏమని మాట్లాడాలో తెలియక కొంతసేపు రాధనే చూస్తూ నిల్చుండిపోయాను. కొంచెం చీకటిగాఉండే ఆ గదిలో ఆమె కళ్ళెందుకో మెరుస్తున్నాయనిపించింది.

"ఏం కావాలి బావా?" రాధ ప్రశ్నకు కొంచెం ఉలిక్కిపడ్డాను. పేపరిద్దామని మాట్లాడకుండా కొంచెం దగ్గిరగా వెళ్ళాను కాని నా కాళ్ళు ఎందుకో కొంచెం వణికాయి.

"ఫలితాలు వచ్చేట్లున్నాయే! ఏమయిందేమిటి?" అని అడిగింది రాధ నా చేతిలోని పేపరును అందు



సినిమా కథ

కుంటూ నేనేమి జవాబు చెప్పలేదు. మౌనంగానే పేపరు వోమాటు తిరగేసి "నీ నంబరు ఏమిటి బావా?" అని అడిగింది కొంచెం తలెత్తి చూసి

"పరీక్ష తప్పాను రాధా!" అని ఎలాగో అనగలిగాను

"అయితే మళ్ళీ కడతావా?" పేపరుని తిరిగి ఇచ్చేసింది

"దాని విషయమే ఆలోచిస్తున్నాను రాధా" అన్నాను కాళ్ళు ఎందుకో తాగుతున్నట్లనిపిస్తే మంచం దగ్గిరగాఉన్న చిన్న బల్లమీద కూర్చున్నాను పేపరును మడిచి జేబులో పెట్టుకుంటూ.

"ఆలోచించడానికి ఏముంది? మళ్ళీ చదవడమేగా! రాధ కొంచెం విసుగు కనపరచింది

"చదవాలని ఇష్టంలేదు" అన్నాను తలవంచుకుని నేలను చూస్తూనే

"చదవకుండా ఏం చేద్దామని నీ ఉద్దేశం" ఈ మాటలు కొంచెం బిగ్గరగానే వచ్చాయి రాధ గొంతుకలో చికాకుతో కోపం కలిసింది

"రాధా నేను పడే వేదన నీకు తెలునుంటే నువ్విలా మాట్లాడవు! ఎదుటివారికి నేనంటే ఎటువంటి అభిప్రాయమో ధైర్యంచేసి అడుగలేక వో విలువైన వస్తువుని పోగొట్టుకొన్నాను ఇప్పుడు కూడా నిన్ను నాకొక సహాయం చెయ్యమని అడగానికి వచ్చాను కాని ఎలా అడగాలో తెలియడం లేదు" అన్నాను నేను కూడా గొంతుక కొంచెం పెద్దదిగా చేస్తూ అప్పుడు అంత గట్టిగా మాట్లాడగలగడం ఆశ్చర్యపడవలసినవిషయమే అని ఒకసారి అనుకున్నాను

"నే చేయగలిగిన సహాయం ఏమిటిబావా?" రాధ ముఖంమీద పడి చికాకు పెడుతున్న ముంగురులను వెనక్కు నెట్టుతూ లేచి నిల్చుంది.

"ఈ వూరు విడిచి ఎక్కడికేనావెళ్ళి ఉద్యోగం చేసుకుందామని ఉంది" ఇంకా చెప్పబోతూండగా రాధ నా మాటలకుఅడ్డంవచ్చి "అంతగా ఉద్యోగంలో చేరాలనుకుంటే మామయ్య వచ్చిన తర్వాత ఆలోచించవచ్చు ఇంతమాత్రానికి వూరువిడిచి వెళ్ళవలసినంత అగత్యం ఏమి వచ్చింది బావా?" అంది నావైపు చూసి, అసలే పెద్దవయిన కళ్ళు మరీ పెద్దవిగా చేస్తూ నేను దీనికి ఏమీ సమాధానం చెప్పలేక పోయాను "రాధా! నిన్ను ఒకటి అడుగుతాను చెప్తావా?" అని కొంచెం సందేహంగా అడిగాను

"ఏమిటి!" అన్నట్టు చూసింది నావైపు

"మరి మ" అని ఏదో చెప్పబోయి "ఈ సంబంధం అంటే నీ కిష్టమేనా రాధా?" అని అడిగాను. నా గొంతుక కొంచెం తడబడింది.

"పో! బావా నువ్వు కూడా నన్ను వేళాకోళం పెడ్తున్నావు" అంటూ ముఖానికి చేతులు కప్పేసుకుంటూ మంచంమీదికి వ్రాలిపోయింది సిగ్గుతో

"అందుకే రాధా! నేను ఈ వూరునుండి వెళ్ళిపోవాలని నిశ్చయించుకోడానికి కారణం" అన్నాను బరువుగా.

'అంటే' రాధ ఈమాటు ఆశ్చర్యంగా నావైపు చూసింది. నేను ఆమె చూపులకి తట్టుకోలేక తల వంచుకొనే,

"అవును రాధా! నీకు ఇప్పుడు చెప్పి నీ మనస్సుకి కష్టం కలిగించదలచుకోలేదు. మరి నువ్వు నాకు సహాయం చేస్తానని మాటివ్వగలవా" సంభాషణ ధోరణి మార్చే ఉద్దేశంతో అడిగాను.

"అదేమిటో అడుగు బావా! నే చేయగలిగిందేదైనా వుంటేతప్పకుండా చేస్తాను"అని రాధమాట ఇవ్వగానే, అప్పుడప్పుడు మామయ్య ఇచ్చిన చిల్లర పైకం నా ప్రయాణానికి సరిపోతుందనీ, తన దగ్గిర ఏమేనాఉంటే సర్దుబాటు చేయగలదేమోనన్న నా అభిప్రాయాన్ని వివరించి చెప్పాను. రాధ కొంతసేపు ఏమీ మాట్లాడకుండా నావైపే చూస్తూ ఉండిపోయింది ఆమెవైపు సూటిగా చూడలేక బయటికివచ్చి వసారా స్తంభానికి ఆనుకుని శూన్యంలోకి చూస్తూ ఉండిపోయాను.

చేతిలో ఏదో పొట్లంతో రాధ వచ్చి నా భుజం తట్టేసరికి స్తంభానికి ఆనుకునివున్న నేను కొంచెం ఉలిక్కిపడ్డాను.

'ఇంద బావా' ఇప్పుడు నేను ఇవ్వగలిగింది ఇంతే, అంటూ రాధ చేతిలో పెట్టిన పొట్లంను విప్పగా చిన్నపిల్లలు వేసుకునే బంగారపు మురుగులుచూసి ఆశ్చర్యంగా రాధ వైపుచూసి ఏదో అడగబోయాను. కాని

"దీన్ని గురించి నీకేమీ బెంగ అక్కరలేదు.బావా! అవి నా చిన్నప్పుడు చేయించుకొన్నవి. అమ్మ ఎప్పుడో మర్చిపోయి ఉంటుంది! పెట్టె అడుగున కనిపిస్తే తీసుకుని వచ్చాను

నిన్నెలా అభినందించాలో తెలియకుండా ఉంది రాధా! ఈ ఇంట్లో అడుగుపెట్టిన రోజున కూడా నువ్వే నన్ను ఆహ్వానించావు ఇప్పుడు నీసహాయంతోనే వెళ్ళిపోతున్నాను ఎప్పటికైనా బావ సహాయం నీకు అవసరం కలిగినప్పుడు నేను ఎక్కడఉన్నా సరే నీ దగ్గరకి రావడానికి ప్రయత్నిస్తాను నా సహాయాన్ని నువ్వు కాదనకుండా తీసుకుంటానని మాట ఇవ్వగలవా రాధా" అని ఏదో అర్థరహితంగా చెప్తుండగా అలాగే బావా అంటూ తల ఆడించి, నేను ఇంటికివచ్చి వెళ్ళినట్టు ఎవరికీ చెప్పొద్దని రాధకి చెప్పి ఆమె ఇచ్చే సమాధానమైనా వినిపించుకోకుండా వెంటనే స్టేషన్‌కి చేరుకున్నాను. రైలు కదలిన తర్వాతకాని నా మనస్సు కుదుటపడలేదు

* * *

"బెజవాడ దాటిపోయిందాండీ?" నా ఆలోచనలకి అంతరాయం కలిగిస్తూ ముసుగుతన్ని పడుకుని ఉన్న ప్రయాణికుడు అడిగాడు లేచి కళ్ళు నులుముకుంటూ.

"దాటి చాలాసేపయింది"

"మీరు కూడా మద్రాస్‌కే వెడుతున్నారా?" అతను వేసిన ప్రశ్నకి అవునని జవాబు చెప్పాను, గాలికి కిటికీనుంచి మొహానికి కొట్టిన వాన జల్లుని చేతులతో తుడవడానికి ప్రయత్నిస్తూ. అతను కూడా ఏమీ మాట్లాడకుండా తన బెర్తుమీద వ్రాలుతూ ఏదో పుస్తకంతీసి చదువుకోసాగాడు. నేను తిరిగి నా ఆలోచనలో మునిగిపోయాను.

* * *

మద్రాసుకి చేరుకోగానే స్టేషన్‌లోనే రంగధామరావుగారిని కలవడం నా అదృష్టమనే చెప్పాలి. అతను మామయ్యగారివూర్లోని ప్లీడరుగారి దూరపు బంధువు అవటంవల్ల నే చెప్పినదంతా విన్న తర్వాత తను కూడా ఒంటరిగానే ఉంటడంవల్ల నన్ను తన దగ్గరే ఉండిపొమ్మన్నాడు ఆయన అప్పటికే పేరు గడించిన సినిమా డైరెక్టరు తరచు నాకు కూడా పని నేర్పుతూ వుండేవారు. అవకాశం కల్పించినప్పుడల్లా, ఆయనకి తృప్తి కలిగించేలాగే పనులను నిర్వహించే వాడిని. కష్టపడి చివరకు సినీమా డైరెక్షన్‌లో కొంత అనుభవాన్ని కూడా త్వరలోనే సంపాదించాను

రంగధామరావుకి వయస్సు' మళ్ళినా త్రాగుడు వదులుకోలేకపోయేవారు. ఒకసారి పరిస్థితిమించి తీవ్రమైన జబ్బుకి దారి తీసింది అప్పుడు ఆయన ఒక సినిమాకి డైరెక్షన్ చేస్తూ ఉన్నారు అది ఆగిపోతుందేమోనని ఆయన బెంగపెట్టుకుంటుండగా, ఆ పనిని నాకు అప్పచెప్పి ఆయన్ని విశ్రాంతి తీసుకోమని చెప్పాను మొదట ఒప్పుకోకపోయినా, తర్వాత ఎందుకనో నాకే అప్పగించారు. ఆ సినిమా విజయవంతం అవడంవల్ల రంగధామరావుగారికి నామీద గురి ఎక్కువైంది. త్వరలోనే నేను స్వయంగా సినిమాలుతీసే అవకాశం కూడా కల్పించారు రంగధామరావుగారు. నన్ను ఒక పెద్ద ప్రొడ్యూసర్‌గాచూసే భాగ్యం లేకుండానే ఒకరోజున ఎక్కువగా వచ్చిన గుండె నొప్పివల్ల మరణించారు ఆయన మరణం నన్ను చాలా కృంగదీసిన మాట వాస్తవం రాధ సహాయం, రంగధామరావుగారి ఆదరణ ఈ రెండే ముఖ్యంగా ప్రస్తుత కథని సినిమాగా తీయాలన్న నా కోరికను బలపరచాయి

* * *

టైమెంత అయిందని తోటి ప్రయాణికుడు వేసిన ప్రశ్నకి కొంచెం ఉలిక్కిపడ్డాను. ఒంటిగంట దాటింది ఎందుకో అంతవరకూ వేగంగా వెళ్తూ ఉన్న రైలు కొంచెం మెల్లిగా వెళ్ళడం గమనించాను

“అయితే వచ్చేది బిట్రగుంట అయి ఉండాలి” అని అతను తనలో తాను అనుకుంటూ పుస్తకాన్ని పెట్టెలో పెడుతూ తలదగ్గిర వెలుగుతున్న లైటుని ఆర్పి పడుకున్నాడు ఎక్కువగా ఆలోచించడంవల్ల తల బరువుగా ఉన్నట్లనిపిస్తే ప్రక్కవేసుకొని పడుంటాలన్నాను. ఎప్పుడు పట్టిందో నాకు తెలీకుండానే నిద్ర పోయాను.

బయట ఎవరో కొందరు ప్రయాణికులు నా కంపార్టుమెంట్‌ముందుగా అరుస్తూ, గట్టిగా మాట్లాడుతూ వెళ్ళడంవల్ల నాకు మెలకువ వచ్చింది అప్పటికే ఆరుగంటలు కావస్తోంది ఆగినది ఏ స్టేషనో చూద్దామని తలుపుకేసి క్రిందికి దిగగానే రైలు ఇంకా బిట్రగుంటలోనే ఉండటం గమనించి ఆశ్చర్యపోయాను.

వాన తుంపరలు కొద్ది కొద్దిగా పడుతున్నాయి ప్రయాణీకులు స్టేషన్‌మాస్టర్ గదికి దగ్గిర ఏదో గొడవ చేస్తూ, గట్టిగా అరుస్తున్నారు రైలు ఎప్పటికి కదులుతుందో ఏమో అని గొణుగుకుంటూ నా ముందుగానే ప్లాట్‌ఫారంమీద పచార్లు చేస్తున్నారు కొందరు ఏమీ తోచక

స్టేషన్‌మాస్టర్ గదినుంచి దిగులుతో వస్తూ ఉన్న ప్రక్కకంపార్టుమెంటు ప్రయాణికుని పల్కరించి అడుగగా తెలిసింది బెజవాడ స్టేషన్‌లో చెప్పినట్టుగానే రైలు గూడూరువరకే వెళ్ళుతుందనీ, కానీ గూడూరు వెళ్ళడానిక్కూడా ఇంకా అనుమతి రాలేదనీ ఇంకొక రెండు గంటల్లో రావచ్చుననీ కూడా చెప్పాడు ఇంతలో తోటి ప్రయాణికుడొక్కడులేచి దిగి వస్తూ 'సంగతేమిటి' అని అడిగాడు నేను తెలుసుకున్నదంతా వివరంగా చెప్పాను

“అయితే మద్రాసుకు చేరుకునే సూచన లేమేనా ఉన్నాయా?” అని ఆతురతతో అతను అడిగినప్పుడు అతని తొందరపాటుకు నాలో నేనే నవ్వుకున్నాను క్షణం కూడా తీరికలేనట్టుగా త్వరగా ఇంకొక కంపార్టుమెంటు వైపుకి వెళ్ళబోతూన్న వెయిటర్‌ని పిలిచి, కాఫీని తీసుకొని రమ్మన్నాను కాఫీ వచ్చేదాకా ఏమి చేయటానికీ తోచక మళ్ళీ కంపార్టుమెంటులోకి ఎక్కి కూర్చుని గత స్మృతులలో పడిపోయాను

* *

ఎవరికీ చెప్పకుండా నేను ఆవూరినుంచి వచ్చేసినందుకు మా మామయ్య చాలా కోపగించుకొని ఉంటాడని తెలిసి కూడా మద్రాసుకు చేరుకున్నతర్వాత రెండు మూడు ఉత్తరాలు రాశాను కాని వాటికి జవాబు రాలేదు. కనీసం రాధ ఉనికిని అయినా సూచించమని వ్రాసిన దానికి కూడా మౌనంగానే ఉండిపోయాడు మామయ్య నే నేదో చేయరానిపని చేసినట్టు చీదరించుకుంటున్నాడని ఆ వూరునుంచి వచ్చిన కొందరివల్ల తెలిసింది. కాని నేను చేయగలిగినదేమీ లేదని అనుకుంటూండగా వెయిటర్ కాఫీ తీసుకొని వచ్చాడు కాఫీ ముగించి బయటికి వచ్చి ప్లాట్‌ఫారంమీద నిల్చున్నాను అప్పటికే బాగా ప్రొద్దెక్కింది. వాన తుంపరలు కూడా ఆగిపోయి సూర్యుడు మెల్లగా మబ్బులలోంచి పైకి రావడానికి ప్రయత్నిస్తున్నాడు. ప్రయాణికుల ముఖాల్లో అదోవిధమైన ఆందోళన, ఆతురత కనిపిస్తోంది స్టేషన్‌మాస్టరు తన రూమునుండి బయటికీ, లోపలికీ తిరుగుతూ ఎప్పుడూ తన్ని అంటిపెట్టుకు తనవెంటే తిరుగుతూఉన్న ప్రయాణీకుల ప్రశ్నలకు సమాధానం చెప్తూనే ఉన్నాడు. కాని చాలా అలసిపోయినట్టు కనిపించాడు

ఏమోయి విశ్వం! అంటూ ఎవరో నా భుజం తట్టేవరకూ స్టేషన్‌మాస్టర్ రూమ్ దగ్గిర హడావుడి పడుతున్న ప్రయాణికుల గుంపునే చూస్తూ ఉండిపోయాను

“నన్నింకా గుర్తు పట్టలేదుటోయ్! నేనే శ్రీనివాసరావుని” అన్నాడు నన్ను పలుకరించినతను అతన్ని గుర్తుకు తెచ్చుకొనడానికి ప్రయత్నిస్తుండగానే “మే మెక్కడ జ్ఞాపకం ఉంటాం” ఇప్పుడు ఒక పెద్ద సినిమా ప్రొడ్యూసర్‌వికా!” అన్నాడు కొంచెం వ్యంగ్య ధోరణిలో నాకు కొంచెం చికాకు వేసింది కాని లేని నవ్వును తెచ్చుకుంటూ, అబ్బే అటువంటిదేమీ లేదోయి నువ్వు చాలా మారిపోయావు అందుకనే మొదట గుర్తు పట్టలేకపోయాను” అన్నాను సన్నగా పీలగాఉండే

(53-వ పేజీ చూడుడు)

నారసింహ లేహ్యం
బంగారుతో చేరినది మేహము, [illegible] నిస్సత్తువ వగైరా హరించి బలము రక్తవృద్ధికల్గించును 20 [illegible] వెల రు 3-8-0 పోస్టేజి రు. 1-1-0
పి. సి పి. అండ్ కంపెనీ ఆయుర్వేద సమాజం.
పెరిదేపి (PO) నెల్లూరుజిల్లా.

పండిత డి గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం (ప్రైవేట్)లిమిటెడ్
మదరాసు-17

సినిమాపటాలు
మీరు సినీ కౌగులుగా చేరి, నెలకు మంచి ఆదాయం పొందవలెనన్నచో నేడే మాకు వ్రాయండి. ఉత్తరప్రత్యుత్తరాలు ఇంగ్లీషు లేక హిందీలో వ్రాయవలెను.
BOMBAY FILM SERVICE
(A.M.W.)PHAGWARA.(NR)



సర్వ గర్భాశయ వ్యాధులను పోగొట్టి, ఆరోగ్యమగు సంతానమునకు అనుగుణము చేయును. అన్నిచోట్ల దొరకును. సీసా ౭-౮-౦
కృష్ణా లేబొరేటరీస్ బెజవాడ

శీనుకీ ఎదురుగా బొద్దుగా, లావుగాఉండే శ్రీనివాస రావుకి ఉన్న వ్యత్యాసాన్ని పరిశీలించుకుంటూ.

నీ దర్శనభాగ్యం సాధారణంగా దొరుకుతుందోయ్! ఏదో రైలు ఇక్కడ ఆగిపోబట్టి అకస్మాత్తుగా కలుసుకున్నాం కొంచెం కాఫీ త్రాగివద్దాం పద'' అంటూ రెస్టారెంటు వైపుకి దారి తీశాడు శ్రీనివాసరావు

కాఫీ త్రాగుతూ శ్రీనివాసరావుని అడిగి ఎన్నో విషయాలు తెలుసుకుందామనుకున్నాను కాని అతని తీరుచూసి కొంచెం భయపడ్డాను

నువ్వు ఇప్పుడు ఏం చేస్తున్నావోయ్, అని అడిగాను చివరకు ఏదో ఒకటి అడగాలని.

''ఆ వూర్లోనే ఒక మందుల కంపెనీకి రిప్రెజెంటేటివ్‌గా ఉంటున్నాను దాని పనిమీదే నెల్లూరుదాకా వెళ్తున్నాను ఏదో ఇలా వూర్లు తిరుగుతూ ఉండటమే నా పని'' అన్నాడు తన మామూలు ధోరణిలో

''మా మామయ్యని ఎప్పుడేనా కలుసుకున్నావా? అని అడిగాను. కదిపితే అన్ని విషయాలు చెప్పే శీను స్వభావం తెలిసి

''ఆ కలవకేం ముసలితనం బాగా వచ్చింది. రాధ విషయంలో కొంచెం ఇద్దరూ బెంగపెట్టుకున్నారు. రాధ కూడా. అని ఆగిపోయాడు మధ్యలో.

''రాధ 'విషయం' అంటున్నావు కొంచెం వివరంగా చెప్పవోయి ఆదుర్దాగా అడిగాను మరో రెండు కప్పుల కాఫీకి ఆర్డరిస్తూ శ్రీనివాసరావు ఓసారి కళ్ళు మూసి ఏదో ఆలోచిస్తున్నట్టుగా జుట్టు నొకసారి సవరించుకొని చెప్పడం ప్రారంభించాడు.

''అనుకూలుడైన భర్త, ఆదరించే అత్తమామలు రాధ కాపురం సుఖంగానే గడచిపోయింది మొదట్లో; సంతానభాగ్యం లేదన్న ఒక్క కొరత తప్ప ఆ కొరత కూడా తీరిందన్న సంతోషంతో కాన్పుకి వచ్చిన కొద్ది నెలలు గడవకుండానే ఏదో వాతం వచ్చి భర్త మరణించాడు అత్తమామలు రాధ దుఃఖంలో ఏదైనా అఘాయిత్యం చేస్తుందేమోనని భయపడి మీ మామయ్యగారింటికే వచ్చిఉన్నారు, పురుడు పోసుకొనేవరకూ ఈ దుర్ఘటనకి రాధ ఎంతగా కుమిలిపోయినా పైకి ధైర్యంగానే మసలింది

''పిల్లాడుపుట్టి మూడు నెలలు నిండకుండానే తల్లి తండ్రి ఎంత చెప్పినా వినక అత్త మామలతో పాటు తిరిగి వెళ్ళిపోయింది, వాళ్ళకి ఆ ముసలితనంలో ఆసరాగా ఉందామని భర్త గతించేటప్పటికే ఆదాయం చాలా మట్టుకు తగ్గిపోయిందని తెలుసుకుందిరాధ ఇంటిలో ఒక భాగం అద్దెకు ఇప్పించి తీరిక సమయాల్లో టీచరు ట్రెయినింగ్ పరీక్షకి చదివి పూర్తిచేసింది కూడా కాని పిల్లాడికి మూడేళ్ళు రాకముందే అత్తమామలు మరణించారు; కొద్ది నెలల తేడాలో ఇంక ఆ ఇంట్లో ఎవరున్నారని అక్కడే దేవుల్లాడుతావు ?'' ఇంటికి రమ్మని మీ మామయ్య ఎన్నోసార్లు అడిగి చూశాడు కాని రాధ ఒప్పుకోలేదు ఎందుచేతనో నిన్ను గురించి కూడా ఓసారి అడిగింది నీ అడ్రసు నాకు తెలుసేమో అని నువ్వు మద్రాసులో వుంటున్నట్టు చెప్పానుకాని అడ్రసు తెలీక చెప్పలేదు

''ఒంటరిగా మగదిక్కులేక ఆ ఇంట్లో ఉండటం ఇష్టంలేక ఇల్లు అమ్మేసి గుంతకల్లులో చిన్నప్పుడు

సిసిషహాకేధ

(27 వ పేజీ తరువాయి)

తనతో చదువుకున్న స్నేహితురాలు ఉంటే ఆమె సలహామీదే అక్కడే స్కూల్లో టీచరుగా పనిచేస్తోందని మీ మామయ్య చెప్పగా విన్నాను. ఇక మామయ్యని రాధ తమని గుంతకల్లుకే వచ్చి ఉండమని కోరింది కాని వృద్ధాప్యంలో ఉన్న వూరు విడిచి వెళ్ళిపోవటం ఇష్టంలేక హైస్కూల్ తెలుగు మాష్టారు పిల్లాణ్ణి దత్తత చేసుకున్నాడని కూడా విన్నాను ఇదీ సంగతి'' అంటూ పూర్తి చేశాడు శ్రీనివాసరావు ఇక లేద్దామా అంటూ బరువుగాలేచి నిల్చున్నాను.

శ్రీనివాసరావు వెంట వస్తూ, ఏదో సినిమా విషయాలను గురించి అడుగుతూఉంటే, ఏదో పరధ్యానంగానే జవాబులు చెప్తూ నా కంపార్ట్మెంటుకి చేరుకునే సరికి రైలు వెనక్కి తిరిగి బెజవాడకే వెళ్తుందని తెలిసింది. రైలు బయలుదేరడానికి పది హేను నిముషాలుండనగా శ్రీనివాసరావు తనకు ఈ వూర్లో తెలిసినవాళ్ళున్నారని వాళ్లనిచూసి మర్నాడు బయలుదేరివెళ్తానని అంటూ వెళ్ళిపోబోతుండగా రాధఅడ్రస్సు ఇమ్మని అడిగాను

''ఏం కెందుకోయి అక్కడికి నువ్వేమేనా వెళ్తావా పెడ్తావా'' అంటూ పరిహాసంగా అన్నాడు కాని నేను కొంచెం వేడుకోగా ఒక చీటిమీదరాసి ఇచ్చాడు తను తరచు టూర్లు తిరుగుతూ ఉండడటంవల్ల గుంతకల్లుకి వెళ్ళడం తటస్థించినప్పుడు రాధని చూడమని మామయ్య చెప్పాడని కూడా కొంచెం గర్వంగా చెప్పాడు నేను చీటిని అందుకుంటూ రాధను గురించి ఏదో అడగాలనుకుంటుండగా రైలు కదిలింది

''రైలు బెజవాడలోనే ఆగిపోతుందాండీ''అంటూ తోటి ప్రయాణీకుడు అడుగుతుండగా నేను బెర్తుమీద కూర్చుంటూ, ''లేదు చుట్టు తిరిగి మద్రాసుకి చేరుకోవచ్చు అన్నాను అతను వేసే ప్రశ్నకు కొంచెం చికాకు కలిగినా ఇకచేసేదేమీలేనట్టుగా అతను మళ్ళీ ముసుగుతన్ని పడుకున్నాడు నిద్రపోదామని ప్రయత్నించినా శ్రీనివాసరావు రాధను గురించి చెప్పిన విషయాలే మళ్ళీ గుర్తుకు రాసాగినవి మామయ్య దత్తత చేసుకున్నాడని శ్రీనివాసరావు చెప్పడంలో అర్థం నాకు బోధపడలేదు అది తలచుకున్నప్పుడు ఎందుకో నా కళ్ళు చెమర్చాయి అర్థంలేని ఆలోచనలు బుర్రలో ఇంకా తిరుగుతూ ఉండగానే ఎప్పుడుపట్టిందే గట్టిగా నిద్రపోయాను

రైలు తిరిగి బెజవాడ చేరుకునేసరికి రాత్రి పదకొండుగంటలు దాటింది నేను అనుకున్నట్టుగానే రైలుచుట్టుదారినే మద్రాస్‌కి వెళ్తుందని తెలిసింది ఎక్కువసేపు ఆగకుండానే కొద్ది నిముషాలలోనే రైలు కదిలింది తోటి ప్రయాణీకుడు ఇంకా పడుకునే ఉన్నాడు నిద్ర పట్టడంలేదని సిగిరెట్టు వెలిగించి మళ్ళీ ఆలోచించడం మొదలుపెట్టాను

రాధకి ఆనాడు నేను చేసిన వాగ్దానం గుర్తుకి వచ్చింది.రైలు ఎలాగా గుంతకల్లు మీదుగా వెళ్తుంది

"మోహిని" ఎడిటర్ : డా॥ రాజా చౌదరి
విజ్ఞానం-వినోదం-ఉల్లాసం-కల్గించేయువజన మనోరంజని ప్రేమకథల మాసపత్రికవస్తోంది! ఏజెంట్లకై రూపొందించబడిన బహుమతుల ప్రణాళికలో ఈస్టర్నిన్‌స్టార్ సైకిళ్లు, ఫేవర్‌లూబా వాచీలను, ఏప్రిల్ 30 లోగా ఏజన్సీ తీసుకొని ప్రతీఏజంటూ పొందండి.
మోహిని. స్టేడియంరోడ్, రాజమండ్రి.

శ్రీబాలాంజనేయప్రశ్న
మీరు కోరిన 5 ప్రశ్నలకు వెంటనే వ్రాసి పంపగలము. 2 రూ॥ M. O. చేయండి. నెలలువారీగా 12 నెలలకు 1 సంవత్సరం జాతకము 2 రూ॥ పూర్తి పేరు, జాబు వ్రాసిన టైము తెలిపిన చాలును. హనుమాన్ జ్యోతిషాలయము, 10వలైను, అరండల్ పేట,గుంటూరు-2.

RATNAM'S N-OIL
అంగసరములు బలహీనతి చెంది, చిన్నదనమో తిరిగి యథాప్రకారం అయి పూర్తి సౌఖ్య మనుభవించుటకు 50 సం॥ ప్రఖ్యాతి కలది. 1 సీసా రూ. 10 లు వి. పి. 1-4-0 కావలసినవారు ముందుగా 1-4-0 పంపేది. ఇంగులో స్పెషల్ రకం అర్ధింటుగుణమునకు రూ. 25-0 0 లు
డాక్టర్ రత్నం సన్స్, (Estd 1904) సులక పీటబిల్డింగ్స్, అజంపూరా నూగట్ కద్ది, హైదరాబాద్ -24 (ఆంధ్రప్రదేశ్)

కావలెను
టెలిగ్రఫీస్టులుగను, సిగ్నలర్సుగను, అసిస్టెంటుస్టేషనుమాష్టర్లుగను, వైర్‌లెస్ ఆపరేటర్లుగను, టెలిఫోన్ ఆపరేటర్లుగను శిక్షణ పొందుటకు, విద్యార్థి, విద్యార్థినులు కావలయును. పూర్తివివరములకు 50 న. పై. పంపవలయును
A. I. & W. T. College,
Pothurivarithota, Guntur-1



మీ గుండెను కాపాడుకోనండి

డబ్ డబ్ అనుచు గుండె మెదతెరపి లేక ధ్వనించుచుండును.

* ఆగుచూ ధ్వనించే నాడి
* మూర్ఛ వచ్చేట్లుండుట
* భారము, బడలిక కలుగుట
* ఊపిరి ఆడకుండుట
* వివర్ణమైన ముఖము
* ఎడమచేతియందు నొప్పి
* కాళ్ళ వాపులు
* గుండె దడదడ కొట్టుకొనుట

ఇవి గుండె జబ్బులకు చిహ్నములు.

ఆరోగ్యము పూర్తిగా పొందుటకు స్వయంగా లేక ఉత్తరాలద్వారా

విరాజ్ పండిట్ హర్గాదత్తశర్మ విద్యావాచస్పతి గారిని సంప్రదించండి.

Navratna Kalpa Pharmacy
Jullundur City (India)

సినిమా కథ

కనుక శ్రీనివాసరావుని నన్ను గురించి రాధ అడిగిన విషయం జ్ఞాపకంవచ్చి ఓసారి కలుసుకుంటే బాగుంటుందన్న ఆలోచన వచ్చింది ఎందుకనో ఎటూ నిర్ణయించుకోలేక కొంచెంసేపు తటపటాయించాను చివరికి నా మెదడలో మెరపులాంటి ఆలోచన మెదలింది ఆ ఆలోచన వచ్చినందుకు నాలో నేనే అభినందించుకున్నాను సంతోషంతో ఎప్పుడు నిద్రపోయానో నాకే తెలియలేదు

*   *   *

"అరే మీరు ఇక్కడే దిగిపోతున్నారా? మరి మదరాసుకు వెళ్ళరూ? అంటూ అప్పుడేలేచి కూర్చున్న తోటి ప్రయాణీకుని ప్రశ్నకు "అవునూ! ఇక్కడ గుంతకల్లులో ఒక ముఖ్యమైన పని తగిలింది అంటూ బెడ్డింగును కట్టేసి తలుపు దగ్గరగా నిల్చున్నాను రైలు ప్లాట్‌ఫారం మీదికి వెళ్తుండగా అప్పటికి ఇంకా బాగా తెల్లవారలేదు చలికూడాకొంచెం వేస్తోంది రైలులోంచి దిగి, కూలీకి బెడ్డింగును అప్పగించి టెలిగ్రాం ఆఫీసుకు త్వరగా దారి తీశాను అదృష్టవశాత్తు అది తెరచే ఉంచారు

సినిమా కథ సుఖాంతం చేయడానికి నిశ్చయించ్చుకున్నాను "ఈవార్త సేట్‌కి అందచెయ్" అని సుబ్బారావుకి టెలిగ్రాం ఇచ్చిన తర్వాత బయటికివచ్చి శ్రీనివాసరావు ఇచ్చిన అడ్రసుని ఒకసారి తృప్తిగా చూసి, వడి వడిగా స్టేషన్ బయటికి వచ్చేశాను ★

మనము-మనదేహస్థితి

(23-వ పేజీ తరువాయి)

తగిలిన దెబ్బ మెదడుకు తగలకుండా తలలో బొమికలు కాపాడినట్లే యీ నీరూ, ఒక నీటి దిండులాగా పనిచేసి మెదడుకు ఆ ఆఘాతము తగలకుండా కాపాడతవి మెదడుమీది పొరలలో లోపలి పొర యీ నీటిని స్పందిస్తుంది ఒక్కప్పుడు—ముఖ్యంగా చిన్న పిల్లలలో యీ నీరు విశేషంగా ఉత్పత్తి అయి తలపెద్దదై పోతుంది ఆస్థితిని 'హైడ్రో కెఫాలస్' (Hydro Capalus) అంటారు హైడ్రో అంటే నీటితో కూడుకున్న, కెఫాలస్ అంటే శిరస్సు అని ఆ మాటకర్థము మెదడుమీది పొరలను మెనింజస్ అంటారు ఇవి ఇన్‌ఫ్లేం అయితే ఆ స్థితిని మెనింజైటిస్ అంటారు

వయస్సొల్లో మెదడు 3 పౌను లుంటుంది పురుషుల మెదడు స్త్రీల మెదడుకంటె కొంచెం ఎక్కువగా వుంటుంది పుట్టినప్పుడు మెదడులో కేంద్రములు వృద్ధిచెందివుండవు వాటిలో వివరణ శక్తి వృద్ధిపొందదు ఇతర శరీర భాగములలాగే మెదడు వయస్సుతో పెరుగుతుంది ఈ పెరగడం 5 వ సంవత్సరంవరకు అత్యధికంగా వుంటుంది 20 సంవత్సరముల తరవాత యీ పెరగడం ఆగిపోతుంది వృద్ధులలో ఇతర శరీర భాగములలాగే మెదడు శుష్కించిపోతుంది మనస్సు, బుద్ధి, ప్రతిభ అని మనం చెప్పుకునే శక్తులకన్నిటికీ మెదడే స్థానం ఈ శక్తులు కేవలం మానవజాతికి మాత్రమే విశిష్టమైనవి జంతువుల్లో జ్ఞాపకశక్తి కొంత వుండవచ్చు ఈ శక్తులవల్లనే మనం మాటలను ఏర్పరుచుకుని, భాషను సృష్టించుకొని వాటితో జీవిత కార్యక్రమమును ఒక రకంగా నడుపుకొంటున్నాము. సెరిబ్రం గౌరభాగంలో ఒక్కొక్క విషయానికి పృష్టం ఒక్కొక్క కేంద్రము వున్నదని చెప్పేను మాటలు, దృష్టి, శ్రవణం, స్పర్శ, జ్ఞాపకం వీటన్నింటికీ ఫలితంగా ఏర్పడ్డవి అందుకని మాటలకు సంబంధించిన కేంద్రములు మెదడులో మూడున్నవి వాటిని చిత్రంలో చూడవచ్చును (2 వ చిత్రము)? రోలాండు గాడికి వెనుకప్రక్కవున్న ప్రదేశం సెన్సరీభాగం అంటే స్పర్శాది ఇంద్రియములకు సంబంధించిన భాగం ముచ్చెలగుంటకు ముందున్న భాగమును విజియో—సైకిల్ కేంద్రము అంటారు. విషన్ అంటే దృష్టి సైకిల్ అంటే దూరదృష్టి దూరశ్రవణం, ఇతరులు చూడని, చూడలేనివి చూడడం ఇటువంటి మానసిక లక్షణములు, కలలు భీతులు, ఇటువంటివి ఈ భాగంలో మార్పులవల్ల కలుగుతవి

సెరిబ్రములో గౌరభాగంలో మోటారు కేంద్రములూ, సెన్సరీ కేంద్రములు కూడా శరీరంలో అదోభాగములయిన పాదములకుసంబంధించినవి పైన, శిరస్సుకు సంబంధించినవి క్రింద వుండడం గమనించదగ్గది ఎందుకిల్లావున్నదో అంటే సమాధానం చెప్పడం కష్టం ఊర్ధ్వ మూల మధ శ్శాఖా" అన్న సంస్కృత వాక్యం యిందువల్లనే యేర్పడిందా? కొద్దికాలం క్రిందనే పాశ్చాత్య శాస్త్రజ్ఞులు తెలుసుకొన్న యీ వైజ్ఞానిక సత్యము ఋషులకు తెలుసునా? తెలుసుననే అనుకోవాలి. లేకపోతే శరీరమును వ్రేళ్ళపైనా, కొమ్మలుక్రిందా వున్న చెట్టుతో ఎందుకుపోలుస్తారు?

ఇంతేకాదు సెరిబ్రములో ఎడమ భాగములో వున్న న్యూరానులనుండి బయలుదేరిన ప్రోగులు కుడివైపుకూ, కుడివైపునుండి పోయే పోగులు ఎడమవైపుకీ తిరిగి శరీర పార్శ్వములకు వెన్నుపాము ద్వారా పోతవి

శరీరంలో కుడిభాగము దేవభాగమనీ, ఎడమ భాగము పితృభాగమనీ మనవారి భావన కాని కుడివైపుకు సంబంధించిన, మెదడు భాగము ఎడమవైపు, ఎడమ వైపుకు సంబంధించినది కుడివైపున శిరఃపేటికలో వున్నది పితృకర్మలు చేసేటప్పుడు దేవపూజా సంబంధమయిన తతంగంలో జంధ్యం, ఎడమ భుజంమీదా పితృదేవతలకు సంబంధించిన తతంగంలో కుడిభుజంమీద వేయడంలో అర్థం దేవపూజలో మెదడులో దేవభాగాన్నీ, పితృదేవ పూజలో పితృభాగాన్నీ, జంధ్యం ద్వారా సంబంధించడమేనా వారి ఉద్దేశ్యం? అప్పుడు పితృకర్మ యేర్పడ్డ నాటికే వారికీ వైజ్ఞానిక సత్యం తెలిసివుండాలి గదా? (సశేషము)